# మరో మహాప్రస్థానం

మహాకవి శ్రీశ్రీ కలలు గన్న మరో ప్రపంచం ఆధ్యాత్మికత తోనే సాధ్యం అనే సత్యం తెలుసుకోవడానికి నాకు రెండు పదుల కాలం పట్టింది!

మరో ప్రపంచం మన మధ్యే ఉంది. మనందరి మనసుల్లో దాగి ఉంది. దాని ద్వారం మన సంకల్పమే! అనంతమైన ఈ విశ్వానికి నాథుడు మన హృదయస్థానమనే సింహాసనంలో కొలువై మనల్ని నడిపిస్తున్నాడు. ఆ స్త్రీ పురుష నపుంసక రూపం కాని ఆ అరూప రూపిని చూడాలంటూ సంకల్పం చేయాలి మనసు పరమాత్మ కు మధ్యనున్న మాయ తొలగాలి. ఇక్కడ హరి ఉండడు అని చెప్పడం అసాధ్యం. ఈ క్షణంలో ఈ అక్షరాలు చదువుతూ మీలో కలిగిన ఆలోచనలు మీరు ఇచ్చే తీర్పు అన్నీ వాడి సాక్షిగా జరుగుతున్నాయి! ఇది వాడికి ఎంత దగ్గరో వేదాంతం అనాది మన స్థితిని తెలియజేస్తుంది. మనమంతా అసలు ప్రపంచాన్ని విస్మరించి మరో ప్రపంచంలో తిరుగుతున్నాం. కనిపించే సామాజిక అసమానతలు కేవలం మన కర్మ ఫలాలు. ప్రవృత్తి రహిత శాశ్వత శివ సాయుజ్యమే ధ్యేయంగా సాగే ప్రస్థానమే వేదం ఘోషించిన మహాప్రస్థానం.

ఈ ప్రస్థానంలో నాకు ఎదురైన ప్రాపంచిక విషయాల విశదము శోధనమే ఈ మరో మహాప్రస్థానం యొక్క పరమార్థం. ఈ విషయంలో మీకు కనిపిస్తే చూడండి.

ఐ.వి.ఎన్.ఎస్. రాజు

1/9/2009

# గీత తప్పిన పాదం

చక్రహస్తిని ప్రకటించని
చదువులు చదివి
చాణక్యుల చిత్తవృత్తి
చిత్రమైన విద్యని తలచి
చాల దూరం ప్రయాణించి
చతికిలబడి మతి తడబడి
చదువుల తల్లికి ప్రణమిడి
చాలించా ~~ఈ~~ శోధన

ప్రకృతి పురాణాలు
వెయ్యేళ్ళ కిందటి ఇతిహాసాలు
నమ్మశక్యం కాని వేదోపనిషత్తులు
నాలుక తిరగని సంస్కృత శ్లోకాలు
కోట్లాది దేవతలు
కోట్లకు పడగెత్తిన దేవస్థానాలు
రాష్ట్రపతే వాగే పెద్ద భారతీయుడు
కొంతమందు బడుని సత్యాలు
ఇన్ని సనాతనతలను సాక్షి మాత్రమేనా దైవము?
ఇదే గతితార్కిక భౌతిక వాదం

కనిపించని భూమ్యాకర్షణ
వైద్యాలకందని మొండైన రోగ నివారణ
ధ్యానంతో సర్వం సాధ్యమని
నిరూపించె సంఘటనల సమాహారం
విడుబాసిన కనిపించె సనాతన
నిటలాక్షుని నైజం తొలగించవేడనే
సనాతన ధర్మ ఘోష

సంకేతాలు జాతికి జ్యోతైన భగవత్కింకరులు
రామాయణం ఎప్పుడూ వికసించే ఉద్యాన పుష్పం
భారతం సనాతన ధర్మానికి ఒక వ్యాఖ్యానం
శ్రీమద్భాగవతం ఒక వారంలో వచ్చే మోక్షం
ఇవి మన విద్యావిధానాలకు అందని సత్యాలు

ద్రవ్యోల్బణం తగ్గడం
ధరలు పెరగడం
ఆర్థిక మాంద్యం ఆరంభం
ధర రాదని ధాన్యం సంద్రంలో కలపడం
సనాతనమైన సత్యాన్ని అరిగి అన్వేషించటం.

హైవేలలో మట్టి చోసుకున్న
ఆస్పత్రులలో ఆకలి మరణాలు
హైటెక్ సిటీ ఉన్న నగరంలోనే
అనారోగ్య పరిసరాలు

విద్యావైద్యాలు విపణివస్తువులు
న్యాయం ధర్మం వెలకి కొనుగోలు
స్వపరిపాలన పరిపాలన
పౌరహక్కులు అంబాచ్చదానాలు

దైవం ఎక్కడ?
భక్తి ఎందుకు?
ఆధ్యాత్మికత అన్నం పెట్టదు
ఆరాధన మనే నష్టం
ఇది మానవ నైజం

కష్టాలు మోక్షానికి మెట్లు
త్యాగరాజ రామదాసు ఇతర్లు
రోదనలో రాగం పుడితే
పదాలు హరిపాదాలు చూపితే
జరిగేది నాదోపాసన
త్యాగయ్య చేసిన రామరసాస్వాదన

ఎన్ని దుష్కృత్యాలు కావాలి?
కలిప్రభావం ఇంకా ప్రబలాలి!
అమానుష సంఘటనలన్నీ
హరి ఊహలో పుట్టినవే
ఎవరికేం ఇవ్వాలో నిర్ణయించేవి
హరి హరి చేష్టలే!

ఒక పాట నిష్ఠూరంగా అక్షరం పాడితే
మరొక పాట వద్దంటే డబ్బు
శబరి గుడిసెలో ఎంగిలి ప్రేమంటావు
కృత్రిమ పళ్ళెంలో పెట్టిన అన్నం ఎట్లా నిరాసక్తత

అంతరాలు అంతరంగాలలో,
బాహ్యంలో భగవంతునిపై నింద
భక్తి అంటే దేవుణ్ణి కోరడం
మోక్షమా? అది ఒక తినే వస్తువా?
ఇది మన దౌర్భాగ్యం!

చరిత్రలో చెరగని పేర్లెవరివి?
శ్రమ సృజనను సృష్టికర్త శక్తిని
అపహరించబడానికి వినియోగించిన వారివి
ఒక పోతన ఒక ఆత్మన కాదా దీనికి ఉదాహరణం?

మార్క్స్ మంత్రం ఫలించలేదే?
అమెరికా అధ్యక్ష పాలనకి
ఇంకా అర్థంకాలేదా ఈ అవమానాల మూలం?
ప్రజాస్వామ్యమనే ముసుగులో పాలనసాగుతుండటం
ప్రజా పీడన , ప్రజల రోదన

ఇంకా అర్థంకాలేదా సమస్యలకు మూలకారణం
మళ్ళీ మళ్ళీ అదే పాట — ఆర్థిక వ్యవస్థ పటిష్టత
పాదరక్షలు పాలించిన క్షణాలలో కూడా
పరిష్కరించలేని పాశ్చాత్య పద్ధతిన పరిశోధన
అభివృద్ధి ప్రణాళికా రచన!

ఏ దేశ చరిత్ర చూసిన
ఆధ్యాత్మిక దారిద్ర్యం
భౌతిక అనారోగ్యం
అనుభవాల ఆయుష్షు పెట్టుబడిగా
కొనసాగే పగటి మోసం

నేతలు భావ దరిద్రులు
ప్రగల్భాలు పిచ్చిమాటలు
నాస్తికత్వమంటే దైవ నింద
ధర్మ శత్రుగా దుష్ట శత్రుగా

తనని తాను బాగా మోసం చేసుకొనేవాడే
తరతరాలుగా నిలిచిపోయిన నాస్తికుల నాయకుడు
తనని, తనని నమ్మిన వాళ్ళని తరాలు మోసం చేసిన వాడే.
తరాలు మారినా తరగని నాస్తిక ప్రతిభకలవాడు
తనని, తనవాళ్ళని, తన దేశాన్ని వంచించేవాడు
అంతర్జాతీయ ఖ్యాతి నొందిన నాస్తిక నేత
ప్రపంచ మానవవాద చక్రానికి ఇరుసు

నాస్తికులు యమ భృత్యులు
నాస్తిక నాయకుడే యమభటుడు
నరకాన్ని భువిలో చూపగల ప్రతిభావంతుడు
భారత్ లో జననం మోక్షానికి మార్గం

మన నేతలు మనకు నచ్చరు
కాని మన మనః స్థితి నిర్వేదములు
గమనిస్తే అంతా మిథ్య
మనకున్నదంతా అవిద్య

విశ్వరాజ్య సమితి
పత్రంగా విద్యాలయాలన్నిటి అవిద్య
నేతలయూ ప్రారంభం కావాలి
నాయని ఓటే ప్రవహించాలి!

# దేవస్థానం

భగవంతుని సాక్షిగా ప్రసాద స్వాహం
పదవుల్లో ఉద్యోగులా నియంతలా నిర్వాహణం
ప్రభువు గుడిలో ప్రభుత్వ పరిపాలన
దేవుడి సొమ్ములతో జీతాలు    చోద్య హేళన!

పవిత్రత ని పాతేసిన
పరిపాలనా వ్యవస్థ
భక్తుల పాపభీతితో
వ్యాపారస్థానాలైన దేవస్థానాలు

వాడికి ఎరుగదా?
భక్తుల మొఱవినడా?
పాపులను శిక్షించడా?
దీనులను రక్షించడా?

దైవదర్శనం ధనికులకే సాధ్యమా?
మహా భక్త జనావళికి లఘుదర్శనమేనా?
భక్తుల సేవల పేరిట అమ్ముతోంది ఆచారం
ఆచారాలన్నీ అమ్మకాలకే పరిమితం

పాపం పరాకాష్ఠకు చేరితేనే
పాలనలో సమూల మార్పు
హద్దెరుగని తప్పులు కావివి
మేలుకొనగా మొదలౌను భక్తుల్లో విప్లవం
చైతన్యపు ప్రథమస్థానం మన దేవస్థానం
భక్తులే మనకు ముక్తి ప్రదాలను వైనం.

8/9/2009

# మహాచిత్రం

ప్రతి ఫలం ప్రతిఫలం కోసమే కొంటాం
ఆస్వాదించేటప్పుడు ఆలోచన చేయం
పరమాత్మ సృష్టి ఎంత పదిలంగా ఉందోనని
ప్రతిఫలం పరమాత్మ మనకోసం పండిన
ఒక విచిత్రమైన పంటని అరుదుగా తలుస్తాం
దానిమ్మ ఫలం దాచుకున్న ముత్యాలు
"రసా"స్వాదన చేసి మన జిహ్వకు చెప్పునెన్నో సత్యాలు
అవి మనసును చేరేలోగా
మనం మన యాంత్రిక జీవనంలో ఆదాయాల వెంటాడుతాం

సృష్టివైచిత్ర్యాన్ని సృజించకుండానే
ఆ సత్యాలు బాసిన మనుషులెందరో
పండిన గాయకి రసాన్ని జుర్రుతూ
వివిధాగదాయిని మిగులును గణించేవారెందరో

ఆకు కదలికలో
విరబూసిన పుష్పాలలో
లేలేత చిగురులలో
గాలిలో గంధమై హరితమై
కనరాదా గరళ కంఠుడు?
పంచేంద్రియాలు పరమాత్మని
పరిపరి విధాలుగా వెతికితే!

వాన కురిస్తే
ఎండ ప్రచండమైతే
చలి కొరికితే
గొడుగు, నీడ, కంబళ్ళయినా
తలపించేనా మనసు తహతహగ?

09/09/2009

అదేవాన ఒక కవితా వస్తువు
అదే ఎండ ఒక ప్రాణప్రదాత
అదే చలి ఒక నులివెచ్చని స్మృతికి మూలం
ఇది కాదా మహా విచిత్రం!

ఋతువులు మారిన
విశ్వగమనాన
సహజమైనా
పరిణామానికి బాటవేసి
కళ్ళెంది సృష్టిస్తూ లోకమిది!

వాన వెలిస్తే
గాలి వీస్తే
నులివెచ్చని ఉదయ కిరణం
చెక్కిలిని తాకితే
ఇది మళ్ళీ మళ్ళీ జరిగేదేనని
"మరలా మనసును నడిపే
మనుషుల లోకమిది!

నేనున్నానంటూ తని
గడ్డి పరకలో జీవమై
జాము నడకలో వేగమై
చిన్నారులలో అందమై
తన ఉద్యానాన్ని
చూపే శక్తిని
చూడకే పోవడమెంత విచిత్రం!

మేఘ గర్జనా విద్యుల్లత
ఇంద్రధనస్సు మంచు బిందువు
హేమంతంలో వెన్నెల
వసంతంలో విరబూసిన వనం
ఇవి కావా ఈశ్వరస్వరూపం!

11/9/09

# ఊరేగింపు Vs ఊరెరిగింపు

ఓహో! నీవా!
నెలవై నాకు తప్పి
కొప్పును పడగొట్టి
భాగ్యప్రవాహం వెనుక
నవాలలో దాగున్నావ్

నేను నీ గూటి ఎదురుగా వెళ్తుంటే
నా గాజులు, నా జాబిలి మనసాలు
నీ భద్రుల కోసం నన్ను కూడా శంకిస్తావేమో
ఏకంటి ముందు సలాం వెళ్తానన్నా

నన్ను నేను పరిచయం చేసుకోదలిచి
నీ ద్వారాల్లోకి వస్తే బిక్షువునిగా భావించి
కొన్ని బియ్యం ఒక బెల్లం ముక్కతో
ఏదో వ్యధగా ఏం ప్రసాదాలు చూస్తావో
నా శిరస్సుని చూసి కూడా విసరరో!

నా గుడికి రావటం నీకు తప్పయని
నీ దరికి నేనే వస్తే
నా భజంత్రీల మంగళ ధ్వనులు
నా శోభా సంభాషణాలు ప్రేమ బంధనాలు
ఒక ధ్వని నాలుస్తాం.

నన్ను బన్ని బుజ్జాయి
నా వేదికకు గందరగోళం చేసి!
లాగి చందనాలు పూసి నన్నూరేగించి!
నా ప్రసాదాన్ని తిక్రయించి సాములు చేసినాని!
నా దర్శనాన్ని ప్రసాదంగా మలచి!